చిట్టికథల పోటీలో
రూ. 150 బహుమతి
పొందిన కథ :



# మమకారం

—రమా రమేష్

"కరాగ్రేవసతే లక్ష్మి కరమధ్యే సరస్వతీ..."

"కలాగ్రే వచతే లచ్మి కలమద్యే చరచ్వతీ..."

పొద్దున్నే వీనుల విందుగా తాతా మనవరాల మధ్య జరుగుతున్న శ్లోక పఠనం వింటూ... తులసికోట చుట్టూ ప్రదక్షిణాలు చేస్తోంది పార్వతి.

కోడలు నైటీలోనే మెట్లుదిగి... 'కీర్తి' అంటూ అరిచిన అరుపుకు ముగ్గురూ ఉలిక్కిపడ్డారు!

"కమ్ హియర్!" ఆజ్ఞాపిస్తూ అరిచింది వర్ష.

"ఏంతమ్మా!" ఎంతో అమాయకంగా అడుగుతున్న రెండేళ్ళ కూతురితో...

"పొద్దున్నే నిద్రలేవగానే ఏమనాలని చెప్పాను!" కసురుతూ అడిగింది.

"అదీ... గుడ్డు... గుడ్డు..."

"ఏడ్చినట్టుంది... అందుకే మంచి మానర్స్ నేర్పాలంటాను. గుడ్ మార్నింగ్ మామ్... గుడ్ మార్నింగ్ పాప్. అని నన్ను, నాన్ననూ విష్ చేయాలి అని చెప్పలేదూ? మరి ఆ నోరు తిరగని శ్లోకాలేంటి? పద.." అంటూ బరబర మేడమీదికి తీసుకెళ్తున్న కోడల్ని నిస్సహాయంగా చూస్తూండిపోయారు ఆ ముసలి దంపతులు.

ఇదాఇంట్లో మామూలే. కొడుకు నిశాంత్ ఎంతగానో ఇష్టపడ్డాడని అతనితో బాటే అదే ఆఫీసులో పనిచేసే వర్షను ఏ విధమైన అడ్డంకీ చెప్పకుండా కోడలిగా చేసుకున్నారు. పెళ్ళయిన రెండేళ్ళు బాగానే ఉండేది వర్ష. కీర్తన పుట్టాకే ఎందుకో చిరుబురులు మొదలు పెట్టింది. ప్రతీదానికీ ఏదో ఒకటి అనకుండా ఉండదు. పాపం రామారావు, పార్వతమ్మలే సర్దుకుపోతూంటారు. పసిదాని మీద ప్రాణం పెట్టేసుకున్నారా దంపతులిద్దరూ. కాన్పు అయ్యాక, మూడోనెల రాగానే పుట్టింటి నుంచి వచ్చేసింది వర్ష. రాగానే యిక సెలవలు లేవంటూ ఆఫీసుకు కూడా వెళ్ళసాగింది. ఇంట్లో ఓ ఆయాని పెడ్తానన్నా వద్దని తామే ఆ పసిదాని ఆలనాపాలనా చూసుకోసాగారు పెద్దవాళ్ళిద్దరూ.

నిశాంత్ మొదట్నుండీ ఏనాడూ ఎక్కువగా మాట్లాడడు! పసిదాన్ని చూసినా ఏదో కాస్సేపు ముద్దుచేసి వెళతాడే తప్ప కీర్తన ఆటపాటల్లో పాలుపంచుకోవాలని అనుకోడు.

ఇక వర్ష ఆఫీసునుండి అలసిపోయి వస్తుందేమో.. కాస్సేపు రెస్టు తీసుకుని, ఓ అరగంట పాపతో గడపటం పనే!

పసిపిల్లను ఏడిపించకుండా, ఏ సమయాని కేం కావాలో చక్కగా చూసుకునేవారు బామ్మ తాతయ్యలిద్దరూ.

ఇంటికి వచ్చిన వారంతా... ఆరోగ్యంగా, ముద్దుగా ఉన్న 'పాపాయి'ని చూసి ఎంతో ముచ్చటపడేవారు. వర్ష ఆఫీసులో తోటి ఆడ కొలీగ్స్ అంతా పాపాయిని మెచ్చుకుంటూ, వర్షతో పాపను అంత బాగా చూసుకునే అత్తమామలున్న నువ్వు చాలా అదృష్టవంతురాలివనేవారు.

అంతదాకా బాగానే ఉంది. కానీ ఓరోజు... వర్ష తనతోబాటు అదే ఆఫీసులో పనిచేస్తున్న సునందతో కల్సి, వాళ్ళ బాబుని చూసుకునే ఓ చైల్డ్‌కేర్ సెంటరుకి వెళ్ళింది. అక్కడ ఇద్దరు టీచర్లు, ముగ్గురు ఆయాలు, ఒక పది... పన్నెండేళ్ళ కుర్రాడూ ఓ ఇరవై మంది పిల్లల్ని చూసుకుంటున్నారు. అన్ని వయసుల పిల్లలూ ఉన్నారక్కడ. వారంతా 'ఆంటీ, ఆంటీ' అంటూ టీచర్ల చుట్టూ తిరుగుతున్నారు. వీరిని చూసిన మాడమ్... 'చిల్డ్రన్' ఆల్వేయ్స్ కీప్‌క్వయిట్ అండ్ సిట్‌డౌన్' అనగానే... అంతా కూర్చుండిపోయారు.

# స్త్రీ సేవామందిర్‌కి మరో కలికితురాయి!


అది సేవామందిర్‌కొక పర్వదినం. గ్రామోద్ధరణ కార్యక్రమంలో - స్త్రీ సేవామందిర్ మరొక మెట్టు నందుకుంది.

ఈ ఉద్యమం అసలు 1980లో ప్రారంభ మైంది. అనేక కష్టనిష్ఠూరాలకు ఓర్చి, ఆటంకాల నెదుర్కొని, అధిక వ్యయప్రయాసలతో జరుగుతూ వుంది. మద్రాసులోని బీద పిల్లలకు అమ్మాయిలకు 'ఉచిత వసతి గృహం' గ్రామీణ యువతులకు ఉచిత వేతనాలతో చేతిపనులలో శిక్షణ, చిన్న పరిశ్రమలు, పూలు, పండ్ల తోటల పెంపకం - యిత్యాది కార్యక్రమాలు జరుగుతున్నాయి.

గ్రామీణ మహిళలకు శిక్షణ, ఆదాయం కలిగే నిమిత్తం, స్వెల్ సార్ట్ అన్న ఒక శాఖను స్త్రీ సేవామందిర్‌వారు, మేలత్తూరులో ప్రారంభించారు 1990లో. ప్రభుత్వపరంగా లభించిన 2 1/2 ఎకరాల స్థలంలో నీటి వసతికి ఒక బావిని త్రవ్వి, శిక్షణ, ఉద్యోగ కార్యక్రమాలకు ఒక భవనాన్ని నిర్మించారు.

అదే 'ఎలక్ట్రాన్ భవనం'-

ఇక్కడ 15 నుంచి 20 మంది గ్రామీణ మహిళలకు, ఉపకార వేతనాలు యిచ్చి, ఒక సంవత్సరంపాటు - ఎలక్ట్రానిక్స్ ప్రాథమిక శాస్త్రప్రవేశం, రేడియో, టివిలు, టు-ఇన్-వన్స్, గడియారాలు వగైరా సామాన్లు తయారింపు, సర్వీసింగ్, రిపెయిర్ - మొదలైన క్రియలలో



క్షుణ్ణమైన శిక్షణ యివ్వబడుతుంది. ఇలా శిక్షితులైన యువతులకు ఉద్యోగార్హతయేగాక, స్వయంగా తామే ఒక చిన్న పరిశ్రమను పెట్టుకోగల విద్యాస్తోమత కలుగుతుంది. SIDBI వంటి బ్యాంకుల సహకారాన్ని పురస్కరించుకోవచ్చు.

అసలు యీ ఎలక్ట్రాన్ - ఉద్యమం, ELCOT వారి ప్రోత్సాహంతో ప్రారంభమై, SIDBI వారి సహకారంతో పటిష్ఠమైంది. సుమారు 15 లక్షల ప్రారంభ బడ్జెటుతో SIDBI వారు 6.75 లక్షలు ఉచిత విరాళంగానూ, 6.75 లక్షలు అప్పుగానూ యిచ్చారు.

28.10.92న పెద్దలు, అభిమానులు, ఉద్యోగుల సమక్షంలోశ్రీ డి.కె.ఓజా, IAS, (గాంధీగ్రామ్ రూరల్ ఇన్సిట్యూట్ వైస్ ఛాన్సలర్) ఎలక్ట్రాన్ భవనాన్ని తెరిచారు.

IDBI జనరల్ మేనేజర్ శ్రీ టి.కె. మైత్రాగారి అధ్యక్షతలో పెద్దలందరూ ఒక్కొక్క శాఖను ప్రారంభించారు. ELCOT ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీశక్తికాంతదాస్ IAS రేడియో తయారీ, పరిశోధనశాఖను SIDBI డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్.త్యాగరాజన్ శిక్షణ శాఖను - స్టేట్ డైరెక్టర్ - ఖాదీ అండ్ విల్లేజ్ ఇండస్ట్రీస్ కమీషన్, తమిళనాడు శ్రీకె. మోహన్‌రావు బాతిక్ శాఖను, రీజనల్ డైరెక్టర్, హాండీక్రాఫ్ట్స్ (SR) శ్రీసి.సి.అయ్యప్పగారు మూ అప్పర్ లేసులు చేసే పరిశ్రమ శాఖ ప్రారంభించారు. తరువాత జరిగిన సమావేశంలో స్త్రీ సేవామందిర్ ఉపాధ్యక్షులు శ్రీమతి ఎ.సి.కృష్ణారావుగారు అతిధులకు స్వాగతం చెప్తూ- వారందరూ, వ్యక్తిగతంగానూ, వారి వారి ఉద్యోగపరంగానూ కూడా స్త్రీ సేవామందిర్ కార్యక్రమాలయందు చూపుతున్న అభిమానాన్ని యిస్తున్న ప్రోత్సాహాన్ని గురించి చెప్పారు. స్త్రీ సేవామందిర్ క్రొత్తశాఖ స్వెల్ సార్ట్‌లో ELCOT - SIDI వారి ప్రోత్సాహంతో యింతవరకు జరిపించిన గ్రామీణ యువతుల శిక్షణ, శిక్షితులైన వారు తయారు చేస్తున్న పరికరాలను వివరించి చెప్పారు, స్వెల్‌సార్ట్ కార్యదర్శిని బి. విమల.

---

సునంద మాడమ్‌తో చెప్పి బాబుని తెచ్చుకుంది. "చూశావా వర్షా మా ఖర్మ! ఇంట్లో చూసుకునే వాళ్ళులేక పిల్లల్ని ఇక్కడ వదేస్తాము. పొద్దున్నుండి సాయంకాలం మేం వచ్చేదాకా ఆ ఆంటీలు, ఆయాలూ, మిగతా పిల్లలే వీళ్ళకి కాలక్షేపం..." అంటూ ఏదో చెప్పుకుపోతోంది కానీ... వర్ష ఆలోచిస్తూ ఉండిపోయింది.

ఇంటికొచ్చేటప్పటికి 'అమ్మా!' అంటూ కాళ్ళకు చుట్టుకుపోయిన కూతుర్ని ఎత్తుకుని, గబుక్కున కిందకి దించేసింది వర్ష.

'ఛ...ఛ! ఏమిటీ గంగిరెద్దులా ఈ అవతారం?' గట్టిగా అరిచింది. 'అమ్మా...' మలే... మలే... నేనూ, బామ్మ పేంతం వెళ్ళాం..." అంటూ ముద్దు ముద్దుగా ఏదో చెప్పబోతున్న కీర్తన మాటలు పట్టించుకోకుండా... "అత్తయ్యా! దీనికీ వేషం ఏమిటి?" అంటూ మొహం చిట్లిస్తూ అడిగింది.

"ఎదురింట్లో పేరంటం ఉంటేనూ... పట్టు పరికిణీ వేశాను. నేన్ను వద్దంటున్నా వినకుండా... పక్కవాళ్ళ పాపలాగా తనకూ జడ వెయ్యమంటేనూ." నసుగుతూ చెప్పసాగింది పార్వతమ్మ.

"అదడిగితే?... తలనిండా పిన్నీసులూ, సవరం... ఆ చామంతిపూల జడా, ఛీ ఛీ ఎంతస్సహ్యంగా ఉంది!" మొహం చిట్లిస్తూ అంది వర్ష.

"అదేంటమ్మాయి అలా అంటావు? అంతా ఎంత ముద్దుగా ఉంది చిట్టిపెళ్ళికూతురల్లే అంటూంటే" కల్పించుకుంటూ అన్నారు రామారావు.

"నాకిలాంటి ముసలివేషాలు నచ్చవు. బాబ్ చేయించిన జట్టును హాయిగా వదిలెయ్యక, ఎందుకటా ఈ పాత చింతకాయపచ్చడి పిచ్చి షోకులు" అంటూ కీర్తన ఏడుస్తున్నా, పట్టించుకోకుండా గబగబా జడా, పూలు పీకేసింది.

మర్నాడు పొద్దున్నే తమతోబాటు కీర్తనని కూడా తయారుచేసారు. 'అమ్మా నాన్నా... మీరు పెద్దవారయ్యారు. అదీ మిమ్మల్ని సతాయిస్తోంది. అందుకని వర్ష కీర్తనను ఇవాళ్టినుండి బేబీకేర్‌లో వద్దుల్తూందట. సాయంత్రం వస్తూ తీసుకొస్తాం" - తన డైలాగ్ అప్పజెప్పేసినట్లు చెప్పి వెళ్ళిపోయాడు నిశాంత్.

ముసలి గుండెల్లో బాంబు పడ్డట్టయింది!

"కీర్తీ! టాటా చెప్పమ్మా"- అంటూ చెప్పులు టకటకలాడించుకుంటూ వర్ష వెళ్ళింది! ఇద్దరూ ఆ పూట భోజనం చెయ్యలేదు. ఏ పనీ తోచలేదు ఇద్దరికీ. సాయంత్రానికి, బాగా ఏడ్చినట్టున్న మొహంతో... రాగానే ఇద్దర్నీ వాటేసుకుంది పాపాయి. రాత్రంతా వీళ్ళని వదల్లేదు. తెల్లారి మళ్ళా మొదలు..

ఏం చెయ్యాలా అని మరుసటి రోజంతా ఆలోచించారు. కోడలా మొండిదాయె! కొడుకు... కోడలు మాటకు తాళం వేస్తాడంతే... మెల్లిగా కొడుకుతో మాటల్లో కీర్తనను వదిలే క్రెచ్ ఎక్కడుందో తెల్సుకున్నారు.

మరో వారం రోజులు గడిచాయి.

"చూశారా! కీర్తన ఎంత బాగా క్రెచ్‌కు అలవాటు పడ్డదో! బెంగలేదూ పాడూలేదు." భర్తతో అంటూ, అత్తమామలవంక గర్వంగా చూసింది వర్ష.

ముసలి దంపతులు ముసిముసిగా నవ్వుకున్నారు.

"అమ్మా... మలేమో... బామ్మ తాతయ్య అక్కడే వుంటారుగా నీకు చెప్పద్దన్నారులే అందుకే చెప్పలా.." అంది కీర్తన ముద్దు మాటలతో.

వర్ష అయోమయంగా అత్తమామలవైపు చూసింది.

పిల్లల్లో దేవుడ్ని చూసుకోడమే తమ ఆశయమని క్రెచ్ నడుపుతున్న 'మాడమ్'కు చెప్పి వారిద్దరూ జీతం లేకుండా అక్కడ చేరారని, తను కీర్తనని తీసుకునేందుకు క్రెచ్‌కి వచ్చేముందే వెళ్ళిపోతారని తెలుసుకుని విస్తుపోయింది వర్ష. మమతాను బంధాలని దూరం చెయ్యడం మూర్ఖత్వమని గ్రహించిన వర్ష అత్తమామల్ని క్షమాపణ కోరింది.

"లేదమ్మా వర్షా... ఇదీ ఒకందుకు మంచిదే అయింది. మాకూ కాలక్షేపంగా వుంటుంది" అంది అత్తగారు.

"అయితే ఒకటి... ఇక నీకు భయపడి త్వరగా వచ్చెయ్యక్కర్లేదు" అంటున్న మామగారి మాటలకి వర్షతోపాటు అంతా నవ్వేశారు.